కర్ణాటక

కర్ణాటక మీడియా అకాడమీ చైర్పర్సన్ ప్రముఖ జర్నలిస్ట్ ఎం ఎస్ ఆయేషా ఖానమ్ ను నవంబర్ 4,2024 న బెంగళూరులోని.మీడియా అకాడమీ కార్యాలయంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, కె శ్రీనివాస్ రెడ్డి కలుసుకున్నారు. ఆయేషా ప్రముఖ జర్నలిస్ట్. ఎలక్ట్రానిక్ మీడియా తో సహా పలు మీడియా సంస్థల్లో ఆమె పనిచేశారు. కర్ణాటక మీడియా అకాడమీ కార్యక్రమాలపై చైర్పర్సన్, అకాడమీ సభ్యులు, అకాడమీకార్యదర్శి తో తెలంగాణ అకాడమీ చైర్మన్ పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. "కర్ణాటక పత్రిక అకాడమీ " గా ఇది 1982లో ఏర్పడింది. ఆ తర్వాత "కర్ణాటక మీడియా అకాడమీగా" రూపొందింది. కన్నడ జర్నలిజానికి 175 ఏళ్లుకు పైగా చరిత్ర ఉంది.